# మెఫీబోషెతు నుండి ఆత్మీయ పాఠాలు

మెఫీబోషెతు యోనాతాను కుమారుడు.సౌలు తాత అవుతాడు.యుద్ధంలో సౌలు, యోనాతాను చనిపోతాడు.ఆ యుద్ధంలో సౌలు తన కుమారులు చనిపోగా అప్పుడు మెఫీబోషెతు యొక్క వయస్సు 5 సంవత్సరాలు. కుంటివాడు కాడనికి కారణం వాని దాది వానిని ఎత్తుకొని పరుగు పరుగు పారిపోగా వాడు పడి కుంటివాడాయెను.

## 1) కుంటివాడు అయిన మెఫీబోషెతు

2సమూయేలు 4: 4 సౌలు కుమారుడగు యోనాతానునకు కుంటివాడగు కుమారుడుఒకడుండెను. యెజ్రయేలు నుండి సౌలును గురించియు యోనాతానును గురించియు వర్తమానమువచ్చినప్పుడు వాడు అయిదేండ్లవాడు; వాని దాది వానిని ఎత్తికొని పరుగు పరుగున పారిపోగా వాడు పడి కుంటివాడాయెను. వాని పేరు మెఫీబోషెతు.

## 2) ఆకలితో అలమిటిస్తున మెఫీబోషెతు

2సమూయేలు 9: 4 అతడెక్కడ ఉన్నాడని రాజు అడుగగా సీబా-చిత్తగించుము, అతడు లోదెబారులో అమ్మీయేలు కుమారుడగు మాకీరు ఇంట నున్నాడని రాజుతో అనెను. లోదేబారు అనగా అర్ధం పచ్చిక లేని స్థలం మాకీరు అనగా అర్ధం అమ్మబడినవాడు మెఫీబోషెతు అనగా అర్ధం సిగ్గుకరం 5వ సంవత్సరం నుండి 21 వ సంవత్సరం వరుకు ఆహారం లేని స్థలం లో ఉన్నాడు. రాజా వంశము అయినప్పటికీ పేదరికం అనుభవిస్తున్నాడు.

కారణం తాత చేసిన తప్పులు.

## 3) అన్వేషణ లో దొరికిన మెఫీబోషెతు

2సమూయేలు 9: 3రాజు - యెహోవా నాకుదయచూపినట్లుగా నేను ఉపకారము చేయుటకు సౌలు కుటుంబములో ఎవడైననొకడు శేషించియున్నాడాయని అతని నడుగగా సీబాయోనాతానుకు కుంటికాళ్లుగల కుమారుడొకడున్నాడని రాజుతో మనవిచేసెను. 2సమూయేలు 9: 4 అతడెక్కడ ఉన్నాడని రాజు అడుగగా సీబా-చిత్తగించుము, అతడు

లోదెబారులో అమ్మీయేలు కుమారుడగు మాకీరు ఇంట నున్నాడని రాజుతో అనెను. దావీదు అన్వేషణ చేయించాడు.అదేవిధంగా మన ప్రభువు కూడా మన అందరి రక్షించడానికి ఈ లోకానికి వచ్చాడు.

లూకా 19: 10 నశించినదానిని వెదకి రక్షించుటకు మనుష్యకుమారుడు వచ్చెనని అతనితో చెప్పెను. లూకా 15: 4 మీలో ఏ మనుష్యునికైనను నూరు గొఱ్ఱెలు కలిగి యుండగా వాటిలో ఒకటి తప్పిపోయినయెడల అతడు తొంబది తొమ్మిదింటిని అడవిలో విడిచిపెట్టి, తప్పిపోయినది దొరకువరకు దానిని వెదక వెళ్లడా? ఆదికాండము 3: 9 దేవుడైన యెహోవా ఆదామును పిలిచినీవు ఎక్కడ ఉన్నావనెను.

## 4) దావీదు రాజు దగ్గర నుండి పిలుపు పొందిన మెఫీబోషెతు

2సమూయేలు 9:5 అప్పుడు రాజైన దావీదు మనుష్యులను పంపి లోదెబారులో నున్న అమ్మీమయేలు కుమారుడగు మాకీరు ఇంటనుండి అతని రప్పించెను.మనను కూడా ప్రభువు పిలిచాడు ఎందుకు ఆశార్వాదమునకు వారసులవుటకు కొరకు 1 పేతురు 3:9; సమాధానముగా ఉండుట కొరకు 1కోరి 7:15 ; యేసు క్రీస్తు వారుగా ఉండుట కొరకు 1కోరి 1:9; పరిశుద్ధులవుట కొరకు 1 థెస్ 4:7 ; స్వతంత్రులుగా ఉండుట కొరకు గలతీ 5:13;

ఆయన వెలుగులో ప్రవేశించుట కొరకు 1 పేతురు2:9; క్రీస్తు యొక్క సహవాసమును కొరకు 1కోరి 1:9 ;

నిత్యజీవము పొందుట కొరకు 1తిమోతి 6:12; గొర్రెపిల్ల పెండ్లి విందు కొరకు ప్రకటన 19:9;

ఒక్కటే నిరీక్షణ కలిగియుండుట కొరకు ఎపేసీ 4:4 ; యోగ్యమైన జీవితము జీవించుట కొరకు ఏసీ 4:1-3 ;

మేలు చేసి బాధపడట కొరకు. 1 పేతురు 2:20క్రీస్తు యొక్క మాదిరిని అనుసరించుట కొరకు. 1 పేతురు 2:21

## 5) పేరుపెట్టి పిలువబడిన మెఫీబోషెతు

2సమూయేలు 9: 6 సౌలు కుమారుడైన యోనాతానునకు పుట్టిన మెఫీబోషెతు దావీదునొద్దకు వచ్చి సాగిలపడి నమస్కారము చేయగా దావీదు-మెఫీబోషెతూ అని అతని పిలిచి నప్పుడు అతడు-చిత్తము, నీ దాసుడనైన నేనున్నాననెను. దావీదు కుంటివాడు అనలేదు. మన ప్రభువు కూడా ఈలోకంలో జక్కయాను, నతానేయులు, సౌలు వీరిని పేరుపెట్టి పిలిచాడు.

## 6) ఆశ్చర్యపడిన మెఫీబోషెతు.

2సమూయేలు 9: 7 అందుకు దావీదు-నీవు భయపడవద్దు, నీ తండ్రియైన యోనాతాను నిమిత్తము నిజముగా నేను నీకు ఉపకారము చూపి, నీ పితరుడైన సౌలు భూమి అంతయు నీకు మరల ఇప్పింతును; మరియు నీవు సదాకాలము నా బల్లయొద్దనే భోజనముచేయుదువని సెలవియ్యగా. రోమీయులకు 8: 28 దేవుని ప్రేమించువారికి, అనగాఆయన సంకల్పము చొప్పున పిలువబడిన వారికి, మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము.

1కోరింథీయులకు 2: 9 ఇందును గూర్చిదేవుడు తన్ను ప్రేమించువారి కొరకు ఏవి సిద్ధపరచెనో అవి కంటికి కనబడలేదు, చెవికి వినబడలేదు, మనుష్య హృదయమునకు గోచరముకాలేదు అని వ్రాయబడియున్నది.

## 7) ఒకప్పుడు తన పరిస్థితి ఏమిటో గుర్తు చేసిన మెఫీబోషెతు

2సమూయేలు 9: 8 అతడు నమస్కరించి చచ్చిన కుక్కవంటివాడనైన నాయెడల నీవు దయ చూపుటకు నీ దాసుడనగు నేను ఎంతటివాడను? అనెను.1సమూయేలు 2: 8 దరిద్రులను అధికారులతో కూర్చుండబెట్టుటకును మహిమగల సింహాసనమును స్వతంత్రింప జేయుటకును వారిని మంటిలో నుండి యెత్తువాడు ఆయనే లేమిగలవారిని పెంటకుప్ప మీది నుండి లేవనెత్తు వాడు ఆయనే. భూమి యొక్క స్తంభములు యెహోవా వశము, లోకమును వాటి మీద ఆయననిలిపియున్నాడు. ఉదాహరణకు : రూతు, ఎస్తేరు,

## 8) ఆశీర్వదించబడిన మెఫీబోషెతు

2సమూయేలు 9: 9అప్పుడు రాజు సౌలు సేవకుడైన సీబాను పిలువనంపి-సౌలునకును అతని కుటుంబమునకును కలిగిన సొత్తంతటిని నీ యజమానుని కుమారునికి నేనిప్పించి యున్నాను; 2సమూయేలు 9: 11నా యేలినవాడగు రాజు తన దాసునికిచ్చిన యాజ్ఞ అంతటి చొప్పున నీదాసుడనైన నేను చేసెదనని సీబా రాజుతో చెప్పెను. కాగా మెఫీబోషెతు రాజకుమారులలో ఒకడైనట్టుగా రాజు బల్లయొద్దనే భోజనము చేయుచుండెను.

## 9) ఆనందించబడిన మెఫీబోషెతు

2సమూయేలు 9: 12 మెఫీబోషెతునకు ఒకచిన్న కుమారుడుండెను, వాని పేరు మీకా. మరియు సీబా యింటిలో కాపురమున్న వారందరు మెఫీబోషెతునకు దాసులుగా ఉండిరి. 2సమూయేలు 9: 13 మెఫీబోషెతు యెరూషలేములో కాపురముండి సదాకాలము రాజుబల్ల యొద్ద భోజనము చేయుచుండెను.